

# మాండరిన్ బ్లౌస్

మీరు ఇన్స్టాగ్రామ్ వర్తీ వెడ్డింగ్ కి వెళ్లడానికి చూస్తుంటే, ఈ వీడియో మీ కోసమే.














## కావాల్సిన మెటీరియల్

45 అంగుళాల వెడల్పుగల ఒక మీటర్ సిక్విన్ ఫ్యాబ్రిక్
లైనింగ్ కి 45 అంగుళాల వెడల్పు గల ఒక మీటర్ శాటిన్ ఫ్యాబ్రిక్
మందపాటి ఇంటర్ లైనింగ్ ఫ్యూజింగ్ పావు మీటర్
మాండరిన్ బ్లౌజ్ కి కావాల్సిన టెంప్లేట్ ని మీరు మా వెబ్ సైట్ www.ushasew.com నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చు
14 అంగుళాల ఓపెన్ చేయగల మెటాల్లిక్ జిప్పర్
2 హుక్కులు ఇంకా ఐ సెట్
బీడెడ్ పిన్నులు
చాక్ పీస్
కొలత టేప్
స్కేల్
ఉషా జనోమ్ జిప్పర్ ఫూట్
చేతి సూది
కత్తెర
ఇంకా మ్యాచింగ్ దారం

ఈ వీడియోలో, టెంప్లేట్ తో మాండరిన్ కాలర్ బ్లౌజ్ ని కట్ చేసుకోవం ఎలా, లైనింగ్ ని జాయిన్ చేయటం, మెయిన్ పీస్ ని కలుపుకోవటం, బ్లౌజ్ ఫ్రంట్, బ్యాక్ ముక్కలను ఎటాచ్ చేయటం, బియాస్ స్ట్రిప్స్ తో హెమింగ్ చేయటం, జిప్పర్ ని ఎటాచ్ చేయటం ఇంకా చివరికి హైలైట్ పీస్ అయిన కాలర్ ని కలపటం తెలుసుకుందాం.

## స్టెప్ 1 టెంప్లేట్ మార్కింగ్ ఇంకా కటింగ్


సీక్వెన్డ్ ఫ్యాబ్రిక్ తో మొదలుపెడదాం, ఓపెన్ చేసి, పొడవు ప్రకారం దీన్ని మడుచుకుని, టేబుల్ మీద పరుచుకోవాలి. ఆ తర్వాత, www.ushasew.com నుండి డౌన్ లోడ్ చేసుకున్న మాండరిన్ బ్లౌజ్ టెంప్లేట్ ని ఫ్యాబ్రిక్ మీద పెట్టుకోవాలి. ఇక్కడ చూపిస్తున్నట్టుగా ఫ్రంట్ టెంప్లేట్ ని మడత మీద పెట్టుకోవాలి. ఆ తర్వాత బ్యాక్ టెంప్లేట్ ని పెట్టుకోవాలి. మనకి వేర్వేరుగా రెండు బ్యాక్ ముక్కలు కావాలి కాబట్టి ఇక్కడ చూస్తున్నట్టుగా మడత మీద పెట్టలేదు. దాని మీద కాలర్ టెంప్లేట్ ని సరిచేసుకోవటానికి మిగిలిన ఫ్యాబ్రిక్ ని ఉపయోగించుకోవాలి. ఇంకో టెంప్లేట్ ని ఫ్యూజింగ్ కోసంలాగే, కాలర్ టెంప్లేట్ కి సీమ్ కచ్చు ఉండేలా చూసుకోవాలి. అవి కదలకుండా ఉండటానికి వాటికి బీడెడ్ పిన్నులు పెట్టుకోవాలి. చాక్ పీస్ తీసుకుని ఫ్యాబ్రిక్ మీద ఈ టెంప్లేట్స్ ని మార్క్ చేసుకోవాలి. ఫ్యాబ్రిక్ మీద మెల్లగా మెటీరియల్స్ ని గీసుకోవాలి. అది అయ్యాక, టెంప్లేట్ కున్న పిన్నులు తీసేయాలి. టెంప్లేట్ ని తీసేసి, కట్ చేసుకునేటప్పుడు ఫ్యాబ్రిక్ కదలకుండా ఉండటానికి మళ్ళీ ఫ్యాబ్రిక్ కి పిన్నులు పెట్టుకోవాలి.





ఒక కత్తెర తీసుకుని ఫ్యాబ్రిక్ నుండి ముక్కలు కట్ చేసుకోవాలి. ముందు ఫ్రంట్ పోర్షన్ తో మొదలుపెట్టి ఆ తర్వాత కాలర్ ని కట్ చేసుకోవాలి, అలాగే బ్యాక్ పార్ట్ కట్ చేసుకోవాలి. అదే విధంగా, టెంప్లేట్స్ ని ఉపయోగించుకుని శాటిన్ లైనింగ్ ఫ్యాబ్రిక్ నుండి కావాల్సిన ముక్కలను కట్ చేసుకోవాలి, ఇందాక మనం వీడియోలో చూసినట్టుగా చేయాలి. ఇప్పుడు మీదగ్గర ఫ్రంట్, బ్యాక్ ఇంకా కాలర్ ముక్క ఉండాలి. కాలర్ కి మనకి రెండు ముక్కల శాటిన్ లైనింగ్ ఫ్యాబ్రిక్ కావాలి.







మీకు ఈ ముక్కలన్నీ సిద్ధమయ్యాక, ఫ్యూజింగ్ అవుట్ చేసుకోండి. ఫ్యూజింగ్ అంటే ఫ్యాబ్రిక్ కి అదనపు స్థిరత్వాన్ని ఇవ్వటం, దాని ఆకారాన్ని ఉంచేలా చేయటం అన్నమాట. దీన్ని మనం కాలర్ మీద ఉపయోగిస్తాం. మెరుస్తున్న భాగం రాంగ్ సైడ్, అది ఫ్యాబ్రిక్ మీద అతుక్కుంటుంది. సీమ్ అలౌన్స్ లేని కాలర్ టెంప్లేట్ ని ఫ్యూజింగ్ రైట్ సైడ్ మీద పెట్టి చాక్ పీస్ తో దానిమీద గీసుకోవాలి. గుర్తుంచుకోండి, ఈ టెంప్లేట్ సీక్వెన్డ్ ఫ్యాబ్రిక్ కోసం ఉపయోగించిన కాలర్ టెంప్లేట్ కంటే కొంచెం చిన్నదిగా ఉంటుంది. కాలర్ ముక్కని కట్ చేసి తీసుకోండి. కత్తిరించుకునేటప్పుడు జాగ్రత్తగా కత్తిరించుకోవాలి లేదంటే మూలముక్కల దగ్గర తప్పు జరగొచ్చు.






ఇప్పుడు, మిగిలిన శాటిన్ లైనింగ్ ఫ్యాబ్రిక్ ని ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా సగానికి మడుచుకుని, ఆ తర్వాత ఎక్కువ ఉన్న ఫ్యాబ్రిక్ ని కట్ చేసుకోవాలి. ఇప్పుడు ఈ ఫ్యాబ్రిక్ నుండే బియాస్ స్ట్రిప్ ని కట్ చేసుకుందాం. ఫ్యాబ్రిక్ అంచు నుండి 1.5 అంగుళం కొలుచుకుని దాన్ని మార్క్ చేసుకోవాలి. ఇలాగే ఫ్యాబ్రిక్ అంతా చేసుకోవాలి. అలా చేసుకున్న తర్వాత, మార్క్ చేసుకున్న పాయింట్స్ ని బట్టి ఒక రూలర్ తో స్ట్రయిట్ లైన్ ని గీసుకుని, స్ట్రిప్ కట్ చేసి తీసుకోవాలి. ఇదే విధంగా వేరే రెండు స్ట్రిప్స్ కి చేసుకోవాలి, ఇప్పుడు మీ దగ్గర మొత్తం మూడు బియాస్ స్ట్రిప్స్ ఉంటాయి.

మీ మాండరిన్ కాలర్ బ్లౌజ్ ని కుట్టుకోవటానికి కావాల్సిన ముక్కలు ఇదిగో ఇవే. ఒకసారి రీక్యాప్ చూద్దాం, ఇది మన ఫ్రంట్ పీస్, ఇది కాలర్, ఇది ఫ్యూజింగ్, ఇవి బ్యాక్ పీసెస్, ఇంక ఇది బియాస్ స్ట్రిప్.

## స్టెప్ 2 : సీక్విన్ ఫ్యాబ్రిక్ కి లైనింగ్ ఫ్యాబ్రిక్స్ ని ఎటాచ్ చేయటం, డార్ట్స్ ని క్రియేట్ చేసుకోవటం



లైనింగ్ తో పాటు ఫ్రంట్ పీస్ ని తీసుకోండి, వాటి పిన్నులు తీసేసి ఫ్యాబ్రిక్ ని తెరవండి. సీక్విన్డ్ ఫ్యాబ్రిక్ రాంగ్ సైడ్ ని ఇక్కడ చూపిస్తున్నట్టుగా లైనింగ్ రైట్ సైడ్ మీద పరుచుకోండి. మెయిన్ సీక్విన్డ్ ఫ్యాబ్రిక్ కి లైనింగ్ ఫ్యాబ్రిక్ ని ఫిక్స్ చేసుకునేలా పాయింట్ చేసినట్టు మొత్తం ఇక కుట్టటం మొదలుపెట్టుకోవాలి.






ఇప్పుడు ఈ ముక్కలను ఉషా వండర్ స్టిచ్ ప్లస్ సూయింగ్ మెషిన్ దగ్గరకు తీసుకువెళ్దాం. ప్రెస్సర్ ఫూట్ కింద పెట్టి ఫ్యాబ్రిక్ ని సరి చేసుకోవాలి. స్టిచ్ సెలక్టర్ డయల్ ని A కి, స్టిచ్ లెంగ్త్ ని 2.5 కి సెట్ చేసుకుని కుట్టటం మొదలుపెట్టాలి. ఏదైనా మూలలకి వచ్చినప్పుడు పివోట్ టెక్నిక్ ని ఉపయోగించండి, అప్పుడు మీరు సూదిని ఫ్యాబ్రిక్ లోనే ఉంచి ఫ్యాబ్రిక్ ని తిప్పుకోవచ్చు. ఫ్రంట్ పీస్ ఆర్మ్ హోల్ నుండి నెక్ లైన్ ఇంకా సైడ్స్ మొత్తం కుట్టుకోవాలి. మిగిలిన దారాన్ని కట్ చేసుకోవాలి.







మీ ఫ్రంట్ పీస్ ఈ విధంగా ఉండాలి, కానీ ఇది ఇంకా పూర్తి కాలేదు. ఇంకోసారి టెంప్లేట్ ని తీసుకుని ఒక సగం మీద పెట్టుకోవాలి. కింద రెండు గాడులను గమనించండి, అలాగే మధ్యలో ఒక డాట్ ఉంటుంది. డార్ట్ కోసం ఈ మార్కులు. చాక్ పీస్ తో టెంప్లేట్ మీద సూచించిన డార్ట్ పాయింట్స్ ని మార్క్ చేసుకోవాలి. మార్క్ చేసుకున్నాక, టెంప్లేట్ ని తిప్పి, ఇలాగే ఇంకోసగం మీద కూడా మూడు పాయింట్లని మార్క్ చేసుకోవాలి. ఆ తర్వాత టెంప్లేట్ ని తీసేసి ఇక్కడ చూపిస్తున్నట్టుగా ట్రయాంగిల్ డార్ట్ ని చేయటానికి రూలర్ సహాయంగా రెండు గాట్లని, ఒక డాట్ ని జాయిన్ చేసుకోవాలి. ఇలఅగే రెండువైపులకి చేసుకోవాలి. మీ లైన్స్ స్ట్రయిట్ గా ఉండేలా చూసుకోవాలి






ఇప్పుడు మనం ఈ డార్ట్స్ ని కుట్టాలి, వీడియోలో చూపిస్తున్నట్టుగా రెండు చివర్లని మ్యాచ్ చేసుకోవాలి, లైన్ మీద కుట్టాలి. కుట్లు గట్టిగా ఉండాలంటే రివర్స్ కుట్లు వేయటం మర్చిపోకండి. దారం కట్ చేసుకుని ఇలాగే ఇంకోవైపు కూడా కుట్టాలి. లైన్స్ మ్యాచ్ చేసుకుని వాటి మీద కుట్టాలి. అది కుట్టటం అయ్యాక, మిగిలిన దారాన్ని కట్ చేసుకోవాలి. కుట్టిన తర్వాత మీ ఫ్రంట్ పీస్ వెనుక నుండి ఇలా ఉండాలి, ఫ్రంట్ నుండి ఇలా ఉండాలి.





ఇప్పుడు బ్యాక్ పీస్ తీసుకుని, దానికున్న పిన్నులు తీసేద్దాం. మన ఫ్రంట్ పీస్ లా కాకుండా, బ్యాక్ పీసెస్ లైనింగ్ కాకుండా రెండు వేర్వేరు భాగాలు, అదేంటని మీకు ఆశ్చర్యంగా ఉందికదా, ఇది బ్లౌజ్ ఓపెనింగ్, దీనికి జిప్పర్స్ తో క్లోజర్ ఉంటుంది.

ఫ్రంట్ పీస్ లాగే, మెయిన్ సీక్విన్డ్ ఫ్యాబ్రిక్ రాంగ్ సైడ్ ని, శాటిన్ లైనింగ్ ఫ్యాబ్రిక్ రైట్ సైడ్ మీద పెట్టుకోవాలి. ఇప్పుడు మనం మొత్తం కుట్టుకుంటూ మెయిన్ ఫ్యాబ్రిక్ కి లైనింగ్ ని ఎటాచ్ చేసుకోవాలి.




మరొకసారి, ఫ్యాబ్రిక్ ని మీ ఉషా వండర్ స్టిచ్ ప్లస్ సూయింగ్ మెషిన్ దగ్గరకు తీసుకువెళ్ళి, ఒక్కొక్క ముక్కగా కుట్టుకోవాలి. ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా అన్నివైపులా కుట్టుకోవాలి, చివరికి వచ్చినప్పుడు పివోట్ టెక్నిక్ ని ఉపయోగించాలి, అందువల్ల ఆగకుండా మొత్తం ఒకేసారి కుట్టుకోవచ్చు.

















దారం కట్ చేసుకుని, ఇంకో పీస్ కుట్టటం మొదలుపెట్టాలి. మీరు కుట్టిన ముక్కలు ఈ విధంగా ఉండాలి.

ఇప్పుడు వెనుక డార్ట్ విషయానికొద్దాం, బ్యాక్ టెంప్లేట్ ని ఫ్యాబ్రిక్ మీద పెట్టుకుని, టెంప్లేట్ మీద సూచించిన మూడు పాయింట్స్ ని మార్క్ చేసుకోవాలి. టెంప్లేట్ తిప్పుకుని, ఇలాగే ఇంకో ముక్కకి కూడా మార్క్ పెట్టుకోవాలి. మార్కులు పెట్టుకున్న తర్వాత, ఒక రూలర్ తీసుకుని మార్క్ చేసుకున్న డార్ట్ పాయింట్స్ ని కనెక్ట్ చేసుకోవాలి. మీ మార్క్ స్ట్రయిట్ లైన్ గా ఉండేలా చూసుకోవాలి.
ఈ డార్ట్స్ ని కుట్టటానికి, బాటమ్ డార్ట్ పాయింట్ ని అలైన్ చేసుకుని ఇక్కడ చూపిస్తున్నట్టుగా ఫ్యాబ్రిక్ ని మడుచుకుని, ఇప్పుడు మార్క్ చేసిన లైన మీద  కుట్టాలి. ఈ స్టెప్ కి రివర్స్ కుట్లు ముఖ్యం. ఇదే ప్రక్రియని ఇంకోవైపుకి కూడా రిపీట్ చేసుకోవాలి. దారాలు మిగిలి ఉంటే వాటిని కట్ చేసుకోండి. మనం కుట్టిన డార్ట్స్ ఈ విధంగా ఉండాలి.

## స్టెప్ 3: షోల్డర్ ని ఇంకా సైడ్ సీమ్స్ ని కుట్టటం ద్వారా ఫ్రంట్ ఇంకా బ్యాక్ పీసెస్ ని ఎటాచ్ చేయటం.

ఇక మన జాబితాలో ఉన్న  షోల్డర్స్ ని జాయిన్ చేయడం ద్వారా ఫ్రంట్ ఇంకా బ్యాక్ పీస్ ని ఎటాచ్ చేయటం. రెండు బ్యాక్ పీసులని ఫ్రంట్ పీస్ మీద పెట్టాలి, రైట్ సైడ్ రైట్ సైడ్ ఫేసింగ్ లో ఉండాలి, రెండు షోల్డర్స్ ని పిన్ చేసుకోవాలి. షోల్డర్ అంచుని ప్రెస్సర్ ఫూట్ తో అలైన్ చేసుకుని కుట్టటం ప్రారంభించాలి. కుడుతున్నప్పుడే పిన్నులను తీసేసుకోవాలి. ఇదే విధంగా మరొక షోల్డర్ కి కూడా చేసుకోవాలి. ఇవే మన బారు కుట్లు, కానీ అంచుల నుంచి పోగులు రాకుండా, మనం ఇప్పుడు వాటి మీద జిగ్ జాగ్ కుట్లు వేసుకోవాలి. ప్యాటర్న్ సెలక్టర్ డయల్ ని C కి, స్టిచ్ లెంగ్త్ ని 1.5 కి సెట్ చేసుకుని, షోల్డర్ అంచుల మీద కుట్టాలి. గుర్తుంచుకోండి, జిగ్ జాగ్ కుట్లు వేస్తున్నప్పుడు రివర్స్ కుట్లు వేయాల్సిన అవసరంలేదు. జిగ్ జాగ్ చేసిన తర్వాత మిగిలిన దారాలను కట్ చేసుకోండి. ఇప్పుడు ఫ్యాబ్రిక్ చాలా చక్కగా ఉందికదా? కుట్టటానికి ముందు రెండు ముక్కలు ఈ విధంగా ఉండాలి. షోల్డర్స్ ఎటాచ్ చేసిన తర్వాత, మనం సైడ్స్ ని కుట్టాలి. ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా సైడ్స్ ని పిన్ చేసుకోవాలి, ఇక సీమ్ కచ్చు మీద కుట్టటం మొదలుపెట్టాలి.

మెటీరియల్ ని ప్రెస్సర్ ఫూట్ కింద పెట్టుకుని, ప్యాట్రన్  సెలక్టర్ డయల్ ని రీసెట్ చేసుకుని బారు కుట్లు కోసం ఏ లో పెట్టుకోవాలి, స్టిచ్ లెంగ్త్ ని 2.5 లో పెట్టుకుని, కుట్టటం మొదలుపెట్టాలి. కుట్లు గట్టిగా ఉండటానికి మొదట్లోను, చివర్లోనూ రివర్స్ కుట్లు వేయాలి. కుడుతున్నప్పుడే పిన్నులను తీసేసుకోవాలి. చివరికి రాగానే, ప్రెస్సర్ ఫూట్ పైకెత్తి, దారాన్ని కట్ చేసుకుని, ఇంకోవైపుకి వెళ్ళాలి. ఇదే విధంగా చేసి కుట్టాలి. మీ కుట్లు ఈ విధంగా ఉండాలి.
















## స్టెప్ 4: ఆర్మ్ హోల్స్ కి, బియాస్ స్ట్రిప్ ఎటా చేయటం, బాటమ్ హెమ్.

మన బ్లౌస్ బియాస్ ఆకారం సిద్ధమైపోయింది, లిస్ట్ లో తరువాతపని బియాస్ స్ట్రిప్స్ ని ఎటాచ్ చేయటం. ఒక స్ట్రిప్ బాటమ్ కి వెళ్తుంది, ఇంక రెండోదాన్ని ఆర్మ్ హోల్స్ దగ్గర ఉపయోగిస్తాం. బియాస్ స్ట్రిప్ మొదట్లో ముప్పావు అంగుళం వదిలేసి, స్ట్రిప్ రైట్ సైడ్ ని ఇక్కడ చూపిస్తున్నట్టుగా ఆర్మ్ హోల్ దగ్గర ఫ్యాబ్రిక్ రైట్ సైడ్ మీద పెట్టాలి. ప్రెస్సర్ ఫూట్ కింద పెట్టి అంచుని అలైన్ చేసి కుట్టటం మొదలుపెట్టాలి. మీరు మొదలుపెట్టిన దగ్గరికి వచ్చే సమయానికి ఆపేయండి. దారాన్ని కట్ చేయటానికి ముందు జాయింట్ వరకు స్ట్రిప్ ని అలైన్ చేసుకుని, ఇక్కడ చూపిస్తున్నట్టుగా బియాస్ స్ట్రిప్ ని నిలువుగా కుట్టాలి. అరంగుళం ఎక్కువ ఉంచి మిగిలిన స్ట్రిప్ ని కట్ చేసుకోవాలి. ఇప్పుడు మిగిలిన రెండు అంగుళాలను కుట్టేయండి, అలాగే బియాస్ స్ట్రిప్ కచ్చుని సాఫీ చేసి దాని మీద కూడా కుట్టాలి. అలా కుట్టటం అయ్యాక, ఇంకో ఆర్మ్ హోల్ ని తీసుకుని, దాన్ని కూడా ఇదే విధంగా కుట్టాలి.

ఆర్మ్ హోల్స్ బయట వైపు కుట్టటం అయ్యింది.

ఇప్పుడు మనం బ్లౌజ్ బాటమ్ దగ్గరికొద్దాం. బియాస్ స్ట్రిప్ ని సగానికి మడుచుకోవాలి, రాంగ్ సైడ్, రాంగ్ సైడ్ ని ఫేస్ చేసి ఉండాలి, దాన్ని బ్లౌజ్ బాటమ్ కి ఎదురుగా పెట్టాలి, బియాస్ స్ట్రిప్ మడిచిన వైపు పైకి ఉండాలి, బాటమ్ దగ్గర అంచులు ఓపెన్లో ఉండాలి. బ్లౌజ్ కింద అంచుని లోపలికి అరంగుళం ఇక్కడ చూపిస్తున్నట్టుగా మడుచుకోవాలి. స్ట్రిప్ మొదట్లో ముప్పావు అంగుళాన్ని వదిలేయాలి. ఫ్యాబ్రిక్ ని ప్రెస్సర్ ఫూట్ కింద పెట్టి కుట్టటం మొదలుపెట్టాలి. కుట్టేటప్పుడు చేయి కదలకుండా ఉండేలా చూసుకోవాలి, చివరి వరకు బియాస్ స్ట్రిప్ సరిగ్గా మడిచి ఉండేలా చూసుకోవాలి. బ్లౌజ్ ఫ్రంట్ ఒక వైపు నుండి, బ్యాక్ వరకు, ఫ్రంట్ ఓపెనింగ్ ఇంకోవైపు వరకు మొత్తం కుట్టాలి. ఓపెనింగ్ ఇంకో అంచు దగ్గరకు వచ్చినప్పుడు చివర్న మళ్ళీ రెండు అంగుళాల స్ట్రిప్ వదులుకుని, మిగిలిన బియాస్ స్ట్రిప్ మొత్తం కట్ చేసుకోవాలి.

అది పూర్తి అయిన తర్వాత, ఇప్పుడు మనం ఆర్మ్ హోల్ దగ్గర, బాటమ్ దగ్గర ఎటాచ్ చేసిన బియాస్ స్ట్రిప్ మీద పైకుట్లు వేసుకుందాం, దీనివల్ల సర్క్యులర్ స్ట్రిప్ చదునుగా ఉంటుంది, ఫినిషింగ్ నీట్ గా ఉంటుంది. వీడియోలో చూపిస్తున్నట్టుగా కుట్టాలి. ఇలాగే ఇంకో ఆర్మ్ హోల్ మీద పైకుట్లు వేసుకోవాలి. మిగిలిన దారాన్ని కట్ చేసుకుని, బ్లౌజ్ బాటమ్ దగ్గరకు రండి. దాని మీద పైకుట్లు వేసేటప్పుడు బాటమ్ బియాస్ స్ట్రిప్ మడత చదునుగా, ఒకేలా ఉండేలా చూసుకోవాలి. మీ ఫైనల్ కుట్లు ఈ విధంగా ఉండాలి. ఇవి ఆర్మ్ హోల్స్, ఇదే బ్లౌజ్ బాటమ్ హెమ్.




## స్టెప్ 5: జిప్పర్ ని ఎటాచ్ చేయటం

తరువాతి స్టెప్ జిప్పర్ ని బ్లౌజ్ కి ఎటాచ్ చేయటం. 14 అంగుళాల ఓపెన్ ఎండెడ్ మెటాలిక్ జిప్పర్ని తీసుకోండి. దాన్ని ఎటాచ్ చేయటానికి, బ్లౌజ్ బ్యాక్ ఒక సైడ్ ని అరంగుళం మడుచుకుని, ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా జిప్పర్ రైట్ సైడ్ ని దానిపైన పెట్టుకుని, దానికి పిన్ను పెట్టుకోవాలి. పిన్నులు మడత లోపలికి వెళ్ళి, జిప్ కదలకుండా గట్టిగా ఉండేలా చూసుకోవాలి.




ఇప్పుడు జిప్ ని పూర్తిగా తెరవండి. బ్లౌజ్ ని తిప్పి, ఇంకో ఓపెన్ వైపు పని చేయాలి. ఇప్పుడు ఇంకో భాగాన్ని అరంగుళం మడుచుకుని, దానిమీద జిప్ ఇంకో చివర్ని పెట్టుకోవాలి. మడిచిన అంచు జిప్పర్ రైట్ సైడ్ మీద ఉండాలి. సులభంగా కుట్టటం కోసం దాని మీద పిన్నులు పెట్టుకోవాలి.
ఇప్పుడు జిప్పర్ ని మూసేద్దాం, దీన్ని ఫ్యాబ్రిక్ కి ఎటాచ్ చేయడానికి పిన్నులు పెట్టిన భాగం వెంట కుట్టాలి




ఇక బ్లౌజ్ ని మీ కుట్టు మిషన్ దగ్గరకు తీసుకువెళ్లండి. సులభంగా కుట్టటానికి ఇంకోసారి జిప్పర్ ని ఓపెన్ చేసి రెగ్యులర్ ప్రెస్సర్ ఫూట్ ని తీసేసి ఉషా జానోమ్ జిప్పర్ ఫూట్ ని పెట్టుకోండి.




అది అయ్యాక ఇక, ప్రెస్సర్ ఫూట్ కింద ఫ్యాబ్రిక్ ని పెట్టి అంచులని సరిచేసుకుని కుట్టటం మొదలుపెట్టండి. రివర్స్ కుట్లు వేయటం మాత్రం మర్చిపోకండి, అవును, అవి జిప్పర్ ని ఎటాచ్ చేసేటప్పుడు అలాగే కుట్లు వేసేటప్పుడు కూడా ముఖ్యమే. దారం కట్ చేసుకుని ఇలాగే జిప్ కి ఇంకోవైపు కూడా కుట్లు వేయాలి. మీరు కుడుతున్నప్పుడే దానికున్న పిన్నులని తీసేయాలి. ఎటాచ్ చేసిన జిప్పర్ సులభంగా ఓపెన్ చేయగలిగేలా ఉండాలి, దానికి ఏ ఫ్యాబ్రిక్ అడ్డుపడకూడకుండా చూసుకోవాలి, మీరు వేసిన కుట్లు ఈ విధంగా ఉండాలి.

## స్టెప్ 6: కాలర్ ని సిద్ధం చేయటం








జిప్పర్ ని ఎటాచ్ చేసిన తర్వాత, ఇప్పుడు మనం కాలర్ గురించి చూద్దాం, అదే ఈ బ్లౌజ్ కి ప్రధాన ఆకర్షణ. మీదగ్గర మీ ప్రధాన సీక్విన్డ్ కాలర్ పీస్ ఉండాలి, రెండు లైనింగ్ ఫ్యాబ్రిక్ కాలర్ ముక్కలు, రెండు ఇంటర్ లైనింగ్ ఫ్యూజింగ్ కాలర్ ముక్కలు ఉండాలి. ఇప్పుడు మనం పైనీగా ఉన్న దాని మీద లేదా లైనింగ్ ఫ్యాబ్రిక్ రాంగ్ సైడ్ కి ఫ్యూజింగ్ ఫ్యాబ్రిక్ రాంగ్ సైడ్ కి ఇస్త్రీ చేయాలి, దాని వల్ల అది అతుక్కుని అదనపు స్థిరత్వాన్ని ఇస్తుంది. ఫ్యాబ్రిక్ ని అలా ఉంచేసి, ఫ్యూజింగ్ సైడ్ ని ఇస్త్రీ టేబుల్ మీద పెట్టి అతి అతుక్కోవటానికి ఇస్త్రీ చేసుకోవాలి. రెండు ముక్కలకి విడివిడిగా ఈ విధంగా చేయాలి. ఇప్పుడు లైనింగ్ ముక్క ఒకటి తిప్పుకోవాలి, రైట్ సైడ్ పైకి ఉండాలి, దాన్ని మెయిన్ ఫాబ్రిక్ మీద పెట్టుకోవాలి. సీక్వెన్డ్ సైడ్ మీవైపు ఉండాలి. ఇప్పుడు ఇంకో లైనింగ్ ఫ్యాబ్రిక్ రైట్ సైడ్ ని ఇక్కడ చూపిస్తున్నట్టుగా మెయిన్ ఫ్యాబ్రిక్మీద పెట్టుకోవాలి. అది అయ్యాక, అన్ని ముక్కలని కలిపి కుట్టటం మొదలుపెట్టాలి. కాలర్ కదలకుండా పిన్ పెట్టుకోవాలి, ఫ్యాబ్రిక్ లోపలికి బీడెడ్ పిన్నులు పూర్తిగా వెళ్ళేలా చూసుకోండి. కుట్టటానికి ముందు, జిప్పర్ ఫూట్ ని తీసేసి రెగ్యులర్ ఫూట్ ని పెట్టుకోవాలి. ఫ్యూజింగ్ ఫ్యాబ్రిక్ దగ్గర్నుంచి కుట్టటం మొదలుపెట్టాలి, ఫ్యాబ్రిక్ పైనుంచి కుట్టకుండా చూసుకోండి. ఇంటర్ లైనింగ్ ఫ్యూజింగ్ చివరికి వచ్చేసరికి, ఫ్యాబ్రిక్ ని తిప్పుకోవాలి. మనం కాలర్ మెటీరియల్ ని ఒకేసారి ఆపకుండా కుడతాం, కానీ మూడువైపులు మాత్రమే కుడతాం, అదెందుకో చూడండి.















అది పూర్తి అయ్యాక,  ఏదైనా దారం మిగిలితే కట్ చేసి, పిన్నులు తీసేయండి. మనం ఇంకా కుట్టిన ఫ్యాబ్రిక్ సైడ్స్ లో గాట్లు పెట్టుకోవాలి. అలాగే ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా పైనుంచి డయాగ్నల్ గా అంచులను కూడా కట్ చేసుకోవాలి, కుట్ల మీద నాట్ కట్ చేయటం మాత్రం మర్చిపోకండి. మొత్తం నాచెస్ పెట్టుకుంటూ ఉండండి, సర్క్యులర్ స్టిచ్ ఫ్లాట్ గా రావటానికి ఇది ఉపయోగపడుతుంది. మళ్ళీ చెప్తున్నాను, నాచెస్ ఇస్తున్నప్పుడు కుట్ల మీద కట్ చేయకూడదని గుర్తుంచుకోండి.

ఇప్పుడు కాలర్ ని ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా కుట్టనివైపు నుండి బయటికి తిప్పుకోవాలి. కాలర్ రైట్ సైడ్ ని బ్లౌజ్ రైట్ సైడ్ వైపు పెట్టాలి, కాలర్ అంచుని జిప్పర్ అంచుతో సరిచేసుకోవాలి, ఇదిగో ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా చేయాలి, అది కదలకుండా పిన్ పెట్టుకోవాలి, కాలర్ మొత్తం ఇలాగే పిన్ను పెట్టుకోవాలి. పిన్నులు పెట్టుకున్న తర్వాత, మిగిలిన జిప్ ని కట్ చేసుకోవాలి.

సులభంగా కుట్టటం కోసం, జిప్ ని ఓపెన్ చేసి జిప్పర్ ఫూట్ తో కాలర్ అంచుని సరి చేసుకుని కుట్టటం మొదలుపెట్టాలి. ఇంకో వైపు కుట్టేటప్పుడు దానికున్న పిన్నులను తీసేయచ్చు. ఇక్కడ చూస్తున్నట్టుగా, మనం కాలర్ ని కుట్టి బ్లౌజ్ కి ఎటాచ్ చేసాం.








## స్టెప్ 7, కాలర్ ఫినిషింగ్, ఆమ్ హోల్స్ ఇంకా బాటమ్ కి చేతిపని చేయటం

ఇంక ఇప్పుడు నీట్ ఫినిష్ కోసం, కాలర్ ఓపెన్ అంచులను మనం చేతితో కుట్టాలి. కాలర్ కుట్టటం పూర్తయ్యాక, ఆమ్ హోల్స్ కి హెమ్ చేయాలి, అలాగే బియాస్ స్ట్రిప్ ని లోపలికి మడిచి బాటమ్ కి కూడా హెమ్ చేసి దానిపైన కుట్టాలి. ఇలాగే బాటమ్ లోపలివైపు మిగిలిన బియాస్ స్ట్రిప్ ని మడిచి, దానిపైన కుట్టాలి. చివరి వరకు కుట్టటం కొనసాగించాలి. ఈ స్టెప్ పూర్తి అవ్వగానే, రెండు హుక్స్ తీసుకుని, పర్ఫెక్ట్ ఫిట్ కోసం బ్లౌజ్ కాలర్ కి వాటిని ఎటాచ్ చేసుకోవాలి. హుక్స్ ఐ కి కూడా కుట్లు వేయటం మర్చిపోకండి.



ఇప్పుడు మీ బ్లౌజ్ పూర్తైపోయింది. లైటర్ శారీతో ఈ బ్లౌజ్ వేసుకుంటే ఎంతో బావుంటుంది, పైగా అందులో మిమ్మల్ని చూడగానే చూసినవాళ్ళు వావ్ అంటారు. మీ బెస్ట్ ఫ్రెండ్స్ పెళ్ళి లేదా మీ ఫ్యామిలీ ఫంక్షన్ లో ఇది మిమ్మల్ని ప్రత్యేకంగా చూపిస్తుంది. మీరు వేరే ఇంకే బ్లౌజ్ ని చూడాలనుకుంటున్నారో మాకు తెలియజేయండి. మర్చిపోకుండా లైక్ చేయండి, కమెంట్ చేయండి, ఈ వీడియోని షేర్ చేయండి.